అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 06 ఏప్రిల్ 2023

శివగంగా ఈఎన్‌టీ ఆస్పత్రి సీజ్



- అర్హతలేని వైద్యులు అబార్షన్ చేయడంతో వైద్యారోగ్య శాఖ అధికారుల చర్యలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఖలీల్‌వాడీలో గల శివగంగా ఈఎన్‌టీ ఆస్పత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఈ ఆస్పత్రిలో అర్హత లేని వైద్యులు అబార్షన్ చేసినట్టు తేలడంతో చర్యలకు ఉపక్రమించారు. వివరాల్లోకి వెళ్తే.. గత నెల మార్చి 17వ తేదీనా శివగంగా ఆస్పత్రిలో అబార్షన్‌ను అర్హత లేని వైద్యులు చేసినట్టు నిర్ధారణ అయింది. దీంతో డీఎంఅండ్‌హెచ్‌వో సుదర్శన్ ఆదేశాల మేరకు ఆస్పత్రిని సీజ్ చేసినట్టు వైద్యాధికారులు తెలిపారు. డాక్టర్ వెంకటేశ్, రాజేశ్, గంగాధర్ ఆస్పత్రిని సీజ్ చేశారు.

రాజకీయ లబ్దికోసం పేపర్ లీకేజీ నాటకం

- బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

తమ రాజకీయ లబ్దికోసం తల్లిదండ్రుల్ని మానసిక క్షోభకు గురి చేస్తు బూటకపు లీకేజీ నాటకం ఆడుతున్న బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని పదవ తరగతి విద్యార్థుల తల్లి దండ్రుల ఫోరం ప్రతినిధి నరాల సుధాకర్ అన్నారు. బుధవారం నగరంలోని బండిసంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్ 15 లక్షల మంది విద్యార్థులు, వారి విద్యార్థుల తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చెయ్యడం క్షమించారని నేరమని అన్నారు. పేపర్ లీక్ కుట్రలో ఉన్నవారు ఎంత పెద్ద పదవిలో ఉన్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కొయ్యాడ శంకర్, గైని సంపత్, వికాస్, కష్ణ, అజయ్, సాయి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌ను విస్మరించారు

- జయంతి వేడుకలకు ఏ ఒక్క ఎమ్మెల్యే హాజరుకాకపోవడం బాధాకరం
- జయంతి వేడుకల్లో జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు ఉండి కూడా ఒక్క ఎమ్మెల్యే సైతం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు హాజరుకాకపోవడం బాధాకరమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ అన్నారు. దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి పురస్కరించుకొని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందే విధంగా కృషి చేసిందని పేర్కొన్నారు.

సంఘసంస్కర్తగా, బడుగు బలహీన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారని అన్నారు. జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని పేర్కొన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధాని గా, అనేక శాఖల కు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని అన్నారు. కులరహిత సమాజం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంత గానో కృషి చేశారని కొనియాడారు. వారి పుట్టిన రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మహనీయుల చరిత్రను చదివి నేటి తరం స్ఫూర్తినిపొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీబీపేట ఎంపీపీ బాలమణి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు సిద్దిరాములు, మల్లయ్య గణేష్ నాయక్, బలరాం, రాజలింగం, విజయ్ కుమార్, సంపత్ కుమార్, భాగయ్య, చందర్ నాయక్, యాదయ్య, నాగరాజు, విట్టల్, వెంకట్ రాములు పాల్గొన్నారు.

నిజాంసాగర్ కెనాల్‌కు నీటి విడుదల పెంపు

నవతెలంగాణ స్పందన

- నవతెలంగాణ కథనానికి స్పందన
- రైతులకు అండగా ఉంటాం : జడ్పీ చైర్మన్

నవతెలంగాణ-మాక్లూర్

మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో సాగు నీరు అందక వరి పంట చివరి దశలో ఎండిపోతుండటంతో చి'వరి'కి నీరేది..? శీర్షికతో నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి జడ్పీ చైర్మన్ స్పందించారు. బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి మాదాపూర్ చెరువును బుధవారం పరిశీలించారు. అనంతరం గ్రామ రైతులతో మాట్లాడారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించి పంటలను కాపాడటానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. నిజాంసాగర్ కెనాల్ ద్వారా అలీసాగర్ కెనాల్ ద్వారా సాగు నీరు అందించేందుకు ఇరిగేషన్ ఈఈ కృష్ణమూర్తి, ఏఈ దివ్య భారతికి ఆదేశాలు జారీచేశారు. దీంతో కెనాల్‌లో నీటి విడుదల పెంచారు. నీటి సామర్థ్యం అరఫీట్ పెరిగిందని రైతులు తెలిపారు. ఆయన వెంట మాక్లూర్ ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రాజేందర్, నాయకులు శేఖర్ రావు, సొసైటీ డైరెక్టర్ కాశీనాథ్ రావు, నాయకులు రైతులున్నారు.



కెనాల్‌లో పెరిగిన నీటి విడుదల



రైతులతో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్, అధికారులు

ఇంటర్‌తో సాఫ్ట్‌వేర్ జాబ్

- 8న హెచ్‌సీఎల్ టెక్‌బీ జాబ్ మేళా

నవతెలంగాణ-కామారెడ్డి

ఇంటర్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో హెచ్‌సీఎల్ టెక్ బీ, కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీనా(శనివారం) జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022, 2023 సంవత్సరంలో ఎంపీసీ/ఎంఈసీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం ఉదయం 9 గంటలకు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత / హాల్ టికెట్, ఆధార్ కార్డు నకలు, ఆండ్రాయిడ్ మొబైల్‌తో తప్పకుండా హాజరుకావాలని సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి.ఎల్. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 8074065803, 9493553821 నెంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు.

ఢిల్లీ సభలో జిల్లా నాయకులు

- తరలివెళ్లిన సీఐటీయూ, వ్యకాస నాయకులు, కార్మికులు



ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రైతు కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకొచ్చి కేంద్రం అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసనగా బుధవారం ఢిల్లీలోని రాంలీల మైదానంలో జరిగిన మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ సభకు జిల్లా నుంచి నాయకులు, కార్మికులు పెద్దఎత్తున తరలివెళ్లారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల నిర్వహించిన సభకు తరలివెళ్లారు. రెండుమూడు రోజుల క్రితమే రైళ్లో ప్రయాణించి ఢిల్లీకి చేరుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్‌లకు, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చినట్టు తెలిపారు. ఇవి 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా మారుస్తుందని, కనీస వేతనం అమలు కావడంలేదని అన్నారు. గతంలో కార్మికులకు ఉండే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారని, కావున లేబర్ కోడ్‌లను వెనక్కు తీసుకునే వరకూ కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న వారిలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్‌గౌడ్, నూర్జహాన్, ఆశ నాయకులు లావణ్య, శాంతి, లక్ష్మీ, రాధా, అంగన్‌వాడీలు రాజవ్వ, సుజాత, మధ్యాహ్న భోజన కార్మికులు సుజాత, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ, బిఎస్ఎన్ఎల్‌తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెగిపడ్డ 11 కేవీ విద్యుత్ వైర్‌లు

ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం



తెగి ఇంటిపై పడ్డ 11 కేవీ వైర్(వృత్తంలో)

నవతెలంగాణ-వర్ని

11 కేవీ విద్యుత్ వైర్‌లు ప్రమాదవశాత్తు తెగిపడి ఓ రేకుల ఇంటిపై పడ్డాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటన రుద్రూర్ గ్రామంలోని జేఎన్సీ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు గమనించి అధికారులకు సమాచారం అందజేశారు. గతంలో సైతం వైర్ తెగిపడిందని, అధికారుల తీరుతో గ్రామస్తులకు ప్రాణసంకటంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జేఎన్సీ కాలనీలో కొందరి ఇళ్ల పై నుంచే 11కేవీ వైర్లు వెళ్లాయి. వాటిని పక్క నుంచి ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవించుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరవైయ్యాడని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వైర్‌లను ఇంటి పై నుంచి పక్కకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డే డంపింగ్ యార్డు

- ఎక్కడి చెత్త అక్కడే..
- కంపుకొడుతున్న పరిసరాలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గ్రామాల్లో చెత్తను ఎప్పటికప్పుడు సేకరంచి డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉన్నప్పటికీ పలు పంచాయతీల్లో అమలు కావడం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని రోడ్లే డంపింగ్‌యార్డులుగా మారుతున్నాయి. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో పరిసరాలు కంపు కొడుతున్నాయి.

పెద్దకొడప్‌గల్ మండలంలోని అంజని గ్రామంలో విచ్చలవిడిగా ప్రధాన రహదారి వెంబడి చెత్త వేయడంతో రహదారి డంపింగ్ యార్డుగా దర్శన మిస్తుంది. ప్రతి గ్రామపంచాయతీలో రహదారులను శుభ్రంగా ఉంచాలని చెత్తాచెదారం బయట వేయకుండా డంపింగ్ యార్డుకు తరలించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా పెద్దకొడప్‌గల్ మండలంలోని కొన్ని పంచాయతీలు పాటించడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతన్నాయి. చెత్త పరిసరాల్లో, రోడ్ల వెంబడి ఉండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంజనీ గ్రామాల్లోని పలు వీధులలో రహదారి వెంబడి చెత్తాచెదారాన్ని ప్రజలు వేయడంతో పంచాయతీ వారు సైతం దానిని పట్టించుకోకపోవడంతో నిత్యం రహదారి పక్కనే చెత్తాచెదారం దర్శనమిస్తుంది. వీధుల్లో తిరిగి ట్రాక్టర్ ద్వారా సేకరించాల్సి ఉండగా.. పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. చెత్త సేకరించే ట్రాలీని శ్మశానవాటికలో మూలకు పడేయడంతో తుప్పు పట్టింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాక్టర్ ట్రాలీకి మరమ్మతులు చేయించి చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రోడ్డుపై ఎక్కడి చెత్త అక్కడే..



మూలకు పడ్డ పంచాయతీ ట్రాలీ

ట్రాలీ రిపేర్‌లో ఉంది
సర్పంచ్ పండరినాథ్



ఇటీవల శ్మశాన వాటిక నిర్మాణం కోసం పంచాయతీ ట్రాక్టర్‌తో ఇసుక తెప్పించాం. దీంతో టైర్ పంక్షర్ అయింది. మరమ్మతులు చేయించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతాం.

సీఐటీయూలో బీడీ కార్మికుల చేరిక

- శివాజీ బీడీ కంపెనీలో కార్మికుల జనరల్‌బాడీ సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

జిల్లా కేంద్రంలోని శివాజీ బీడీ కంపెనీ కార్మికులు బుధవారం సీఐటీయూలో చేరారు. అంతకుముందు జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివాజీ బీడీ కంపెనీ ప్యాకర్స్, చాటెన్ బట్టి కార్మికులు సీఐటీయూలో చేరారు. సమావేశంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ పిఎఫ్ ఉన్న బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నెలకు 26 రోజులు పని కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీవో నెంబర్ 41 ప్రకారం కనీస వేతనాల జీవోను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల్ల సత్యం, చక్రపాణి, రాములు, బి శ్రీనివాస్, కే శ్రీనివాస్, టీ లక్ష్మణ్, పురుషోత్తం, ప్రతాపరెడ్డి, ఎస్ రాజు, వి లక్ష్మి పతి, లింబాద్రి, కే శ్రీనివాస్, డి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూలో చేరుతున్న శివాజీ బీడీ కంపెనీ కార్మికులు

పేపర్ లీకేజీలో తపస్ పేరును ప్రస్తావించడాన్ని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

వికారాబాద్ జిల్లా పదవ తరగతి పేపర్ లీకేజీ వ్యవహారంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తప్పుడు సమాచారంతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పేరుని ప్రస్తావిస్తూ సంఘాన్ని అభాసుపాలు చేయడాన్ని ఖండిస్తున్నామని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరళి కష్ణవేణి, భట్టు బద్రినాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యుడైన బండెప్ప అను ఉపాధ్యాయుడుని తపస్ కార్యకర్తగా చూపిస్తూ ఆయన వల్ల పేపర్ లీక్ అయింది అని చెప్పడం చాలా దారుణమైన విషయమని పేర్కొన్నారు. నిజాలు తెలుసుకొని ప్రెస్ ముందు చెప్తే బాగుంటుందని తెలిపారు.

ఒక వైపు పనులు.. మరోవైపు పగుళ్లు



తారు వేసేందుకుసిద్ధం చేసిన రోడ్డు..

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో ఒక వైపు రోడ్లు వేస్తుండగానే.. మరోవైపు పగుళ్లు వస్తున్నాయి. మర్కల్ స్టేజీ నుంచి కుప్రియాల్ గుండా ధర్మారావ్‌పేట్ మొడేగాం గ్రామం మీదుగా బాన్సువాడ వెళ్లే రోడ్డు వరకు నూతనంగా తారు రోడ్డు వేస్తున్నారు. ఇప్పటికీ రోడ్డు పనులు పూర్తి కాకుండానే రోడ్డుకు పగుళ్ల వచ్చాయి. తాడ్వాయి మండలం సంగోజివాడి గ్రామ నుండి సదాశివనగర్ వరకు లింక్ రోడ్డు వేశారు. కొన్ని చోట్ల కంకర వేసి వదిలేయడంతో దుమ్ముదూళీతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్డు బాగుండేదని అంటున్నారు. పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని, పనులు నాణ్యతతో చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డు వేసిన తర్వాత తారు రోడ్డుకు పగుళ్ల

ముదిరాజ్ కులస్తుల గ్రామబహిష్కరణ

- ఇసుక అక్రమ రవాణాతో ప్రమాదాలు జరగుతున్నాయని ప్రశ్నించినందుకు వీడీసీ దుశ్చర్య
- చాయ్ పోయ్యడం లేదని, కిరణా సామాన్ విక్రయించడం లేదని బాధితుల ఆవేదన
- రాత్రికి రాత్రే కిరాయి ఇండ్లు ఖాళీ చేయించినట్టు వెల్లడి
- రామన్నపేట్ వీడీసీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధితులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండటంతో పొలాలకు వెళ్లే వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రశ్నించినందుకు నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట్ వీడీసీ సుమారు 300 ముదిరాజ్ కుటుంబాలను బహిష్కరించింది. 15 రోజులుగా తమకు చాయ్ పొయ్యడం లేదని, కిరణా సామాన్ ఇవ్వడం లేదని, మంచి చెడులకు వేరే కులస్తులను రానీయ్యకుండా ఆంక్షలు విధించినట్టు వాపోయారు. బాధిత కుటుంబీకులు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో..

జీపీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మాచారెడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే బకాయిలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మల్టీ పర్పస్ పని విధానం రద్దు చేయాలని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనాల జీవో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కర్రోల్ల సత్యం, కుచని పురుషోత్తం, చల్లదశరద్ రెడ్డి, పోతుల రవి, గొనుగొప్పుల బాలకిషన్, మామిడి బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ల తొలగింపు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలో గురువారం నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా హమాల్‌వాడీ బ్రిడ్జిపై ఉన్న డివైడర్‌లను పోలీసులు తొలగించారు. హనుమాన్ శోభాయాత్ర కంఠేశ్వర్ ఆలయం నుంచి హమాల్‌వాడీ మీదుగా బ్రిడ్జిపై నుంచి దేవీ రోడ్డు మీదుగా సాగనుంది. ఈ నేపథ్యంలో రూట్ మ్యాప్‌లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. దీంట్లో భాగంగా బ్రిడ్జిపై నిర్మించిన డివైడర్‌లను తొలగించారు.



బ్రిడ్జిపై డివైడర్‌ల తొలగింపు

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భీంగల్

పదవ తరగతి ప్రశ్న పత్రం లీకేజీని ప్రనశ్నించినందుకు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినందుకు నిరసనగా భీంగల్ పట్టణకేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతు పదవ తరగతి ప్రశ్న పత్రం లీకేజీపై నిలదీసినందుకు కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్యలని అన్నారు. వారిని వెంటనే విడుద చేసి వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లీకేజీల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పదవ తరగతి విద్యార్థులపై ఉన్న నర్లక్ష్య ధోరణి అర్థమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. ఈసందర్భంగా డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాష్ట్రంలో లేకు వీరుడుగా మారాడని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువత పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు బిజెపి వైపు యువత కన్నెత్తి చూడడం లేదని, ఉద్యోగాలు భర్తీ చేస్తే తమ ఉనికి ఉండదని రాష్ట్రంలో కుట్రలకు బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ నాయకత్వం రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మెచ్చు శ్రీనివాస్, అనుష ప్రేమ్, రామ్ గోపాల్ రెడ్డి, నరసింహ చారి, శ్రీకాంత్ మల్లెపూల సుభాష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- జయంతి సందర్భంగా ఘన నివాళ్లు

బాబు జగ్జీవన్‌రామ్ 116జయంతి సందర్భంగా నిజామాబాద్‌జిల్లాలో బుధవారం ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి పలుపార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ఉపప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

నవతెలంగాణ-విలేకరులు

నవీపేట్:దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని మండల ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మనికొల్ల గంగాధర్, రమేష్, ఖదీర్, సలీం, అశోక్, సూర్య, చిరంజీవి, సంజీవ్, మోహన్, జీవన్, గంగాధర్, లక్ష్మీ, సావిత్రి, ద్రౌపతి తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళ్ల అర్పించారు. ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కొండగంగాధర్, నల్వాల్ నర్సయ్య మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా చేయాలని, భారత రాజ్యాంగాన్ని తీసివేసి మనవాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రావలసిన రిజర్వేషన్లు లేకుండా దారిద్రరేఖకు దిగువకు చేరుకుంటారన్నారు. కావున రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: పోలీసుశాఖ అధ్వర్యంలో..


నందిపేట్‌లో..


డిచ్‌పల్లి మండలంలో..

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పిసిసి కార్య నిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ భవన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి, కంఠేశ్వర్ రైల్వే కమాన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, దయాకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉష, కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశాబి, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, నగర ఏస్సి అధ్యక్షులు వినయ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగరావు, అవిన్, ముషు పటేల్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కమీషనరేటు కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) జి. మధుసుదన్ రావుబాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి. మధుసుదన్ రావు మాట్లాడుతూ.. ఆయన కుండలో నీటిని తాగడానికి అధి పత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనానికి గురయ్యాడు. సామాజిక, రాజకీయ , బానిసత్యంపై జీవితాంతం యుద్ధం చేశారన్నారు. కార్యాక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్స్ అనిల్ కుమార్, శైలేంధర్, , శేఖర్, అప్పల నాయుడు, సి.సి.ఆర్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో రైల్వే కమాన్ వద్ద టీఎన్జీవో ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించుకొని స్మరించుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా చైర్మన్ అలుక కిషన్ మాట్లాడుతూ... బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘం అమత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి:మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడరు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కరోబర్ షేక్ అసిఫోద్దిన్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు,విడిసి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ:నిజామాబాద్‌నగరంలోని రైల్వే కమాన్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ 40 ఏళ్లపాటు కేంద్ర మంత్రి బాధ్యతలు నెరవేర్చారని, బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, రఘురాం, సఖి, సురేష్, లాయక్, ఆనంద్ పాల్గొన్నారు.


వేల్పూర్‌లో నివాళ్లు అర్పిస్తున్న మంత్రి


నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీగ్జీవన్‌రామ్ రక్షణ మంత్రిగా పాకిస్తాన్ పై విజయం, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం, కార్మిక శాఖ మంత్రిగా కార్మికులకు హక్కులు, ఇలా చెప్పుకుంటూ పోతుంటే ఆయనే ఒక విజయం అని, అన్నారు. భారతదేశం ఒక పుస్తకం అయితే దాని ముఖచిత్రం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కార్యక్రమంలో తదితరులు రెంజర్ల సురేష్, ప్రతాప్ రెడ్డి, కొయేడి నర్సింలు, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, రాఫిక్, వెంకటేష్, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్‌లో అన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందూర్ అన్ ఎంప్లాయ్ అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ తర్ల కీర్తి కుమార్, ప్రధాన కార్యదర్శి ధర్మారం అవిన్, కోరవ సతీష్, జాయింట్ సెక్రెటరీ బోయి అనిల్, నగర అధ్యక్షుడు రమేష్ కాంబ్లే, నగర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

నగరంలోని రైల్వే కమాన్ వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, రైట్ ప్రొటెక్షన్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాము, నుడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కపాల్ సింగ్, టీఎన్జీవోఎస్ మాజీ అధ్యక్షులు గైని గంగారం, ఎమ్మార్పీఎస్ నాయకులు రామచందర్, నాంపల్లి పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ :జలాల్‌పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కమిటీ, గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారని బీఆర్ఎస్ సమన్వయకర్త సుమన్ తెలిపారు.

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతకింది నగేష్, ఉపసర్పంచ్ చీకోటి రవికుమార్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ మీసాల మధుకర్ రావు, గ్రామ అభివద్ధి కమిటీ కోల శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నందిపేట్:మండలంలోని పలు గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. దేశ మాజీ ఉప ప్రధానిగా యాభై ఏళ్లపాటు ఎంపీగా కొనసాగి ప్రపంచ రికార్డు సష్టించిన గొప్ప నేతని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సాయన్న, రాము, మహమూద్, పెద్ద గంగారాం, శంకర్, మోహన్, శు భాకర్, దండు రాజన్న, మల్లేష్, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మండలంలోని వేంపల్లి, నాగంపేట్, రెంజర్ల గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఉన్నారు.

ఆర్మూర్ (వేల్పూర్):వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత, పూజ నరేందర్, పండిత్ ప్రేమ్ పవన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బండారి ప్రసాద్, పట్వారి తులసి, దళిత ఐక్య సంఘటన డివిజన్ నాయకులు జంగం అశోక్, గుమ్మడి చంద్రయ్య , పట్టణ ప్రభుత్వ ఆస్పత్రిలో తహసీల్దార్ వేణుగోపాల్ గౌడ్ ఆస్పత్రి సూపర్డెంట్ నాగరాజు.. తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

మండలంలోని దేగాం, పతేపూర్,, చేపూర్, గోవింద్ పెట్ గ్రామ పంచాయతీల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గంగారెడ్డి,, కొత్తపల్లి లక్ష్మి, ఇందూరు సాయన్న బండమీది జమున గంగాధర్, గోవింద్ పెట్ పంచాయితీ సెక్రెటరీ సుకన్య తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

బైక్ అదుపుతప్పి ఒకరు మృతి

గల్ఫ్ నుండి వచ్చిన రెండు నెలలకే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జాతీయ రహదారి 44 ఇందల్ వాయి టోల్ ప్లాజా ద్విచక్ర వాహనాలు వెళ్లే చిన్న దారి వద్ద బుధవారం ద్విచక్ర వాహనం చెట్టును ఢీ కొన్న ఘటనలో ఒకరు వ్మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పాలేటి బాలకిషన్ (25) ఇందల్ వాయి మండల కేంద్రం నుండి గన్నారం గ్రామానికి వస్తున్నాడు. టోల్ ప్లాజా బిల్డింగ్ గోడ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి గోడకు ఆనుకుని ఉన్న చెట్టుకు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే టోల్ ప్లాజా అంబులెన్స్‌లో తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో బాలకిషన్ మృత్యువాత పడ్డారు. పాలేటి బాలకిషన్ బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లాడు. సెలవుపై రెండు నెలల క్రితం దుబాయ్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు .భార్య రుక్మిణి, నాలుగేళ్ల కూతురు ఉన్నారు. రుక్మిణీ ప్రస్తుతం రెండు నెలల గర్భవతి. ఇంటి పెద్ద ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడింది.


బాలకిషన్ మృతదేహం

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించండి

నవతెలంగాణ-ముప్కాల్

వ్యవసాయ ట్రాన్స్‌పార్మర్లవద్ద అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని ముప్కాల్ విద్యుత్ ఏఈ రవి బుధవారం తెలిపారు. వ్యవసాయ కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లను రాత్రి వేళల్లో గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేస్తు అందులోని ఆయిల్, కాఫర్ వైర్లను ఎత్తుకెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి పూట గస్తీ తిరగాలని కోరారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద బీజేపీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలన తీరును నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు.కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ముప్కాల్ ఏఎస్సై గంగారాం ఆధ్వర్యంలో పోలీసులు చేరుకొని నిరసన ప్రదర్శనను, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని అడ్డుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, ధర్పల్లి జడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు , జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిత్రపటానికి పులా మాల వేసి నివాళులర్పించారు.

మల్కాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ డి సాయన్న, క్యాషియర్ ఈ గంగారం, సభ్యుడు చిక్కయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. మల్లారం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అన్నము సాయిలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యం


కాస్త్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నవీపేట్

ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామికమని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ అన్నారు. మండల అధ్యక్షులు ఆదినాథ్, ప్రధాన కార్యదర్శి రామకష్ణ, యువ మోర్చా నాయకులు బండారి రాజశేఖర్, చరణ్ రెడ్డి తదితరులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కేంద్ర పార్టీ అధ్యక్షుడు బండిసంజయ్‌ను అకారణంగా అరెస్టు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విడుదల చేయకుంటే ఆందోళనలు ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి

పలుగుట్ట మంగి రాములు మహారాజ్


ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసిన నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళలంతా ఐలమ్మ స్ఫూర్తితో అన్యాయాన్ని అంతమొందించడానికి నడుం బిగించాలని పలుగుట్ట మంగి రాములు మహారాజ్ అన్నారు. ఆలూరు మండలం కల్లెడ గ్రామంలో బుధవారం రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి బండి సాయిలు, కల్లెడ శ్రీనివాస్, కల్లెడ సాయిలు ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పురుషులు కూడా ధైర్యం చేయని నిజాం కాలంలో రజాకర్ల రాక్షసత్వానికి ఎదురు నిలిచిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ బీసీప హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మానస గణేష్ మాట్లాడుతూ ..కుల మతాలకతీతంగా పేదల పక్షాన నిలబడి భూస్వాముల అన్యాయాలకు ఎదురు నిలిచిన ధైర్యశాలి ఐలమ్మ స్ఫూర్తితో అందరూ ఐకమత్యంగా ఉండి హక్కుల సాధనకు ఉద్యమించాలని అన్నారు. ఐలమ్మ ఉద్యమం మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని పలుగుట్ట మంగి రాములు మహారాజ్ మానస గణేష్ ఆవిష్కరించి ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనీష్‌గౌడ్, ఎంపీటీసీ సుజాత, సుధాకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మచ్చర్ల రమేష్, రజక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ విధానాలు మారకుంటే గుణపాఠం తప్పదు

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరించే కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు, అఖిల భారత రైతు సంఘం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధానిలోని రామ్ లీలా మైదానంలో లక్షలాదిమందితో నిరసన కార్యక్రమాలను చేపట్టారన్నారు. వారి పోరాటానికి సంఘీభావంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో హమాల్వాడి చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ... నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజా సంపదను ఆదాని, అంబానీ లాంటి కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. ఫలితంగా ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగం పెరుగుతుందని వారు విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు రాయితీలను కల్పిస్తూ నిత్యావసర సరుకుల ధరలను పెంచుతోందన్నారు. దీంతో సామాన్యుల తలసరి ఆదాయం పడిపోతుందని తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే పద్ధతుల్లో చట్టాల మార్పు జరిగిందని, పంటలకు మద్దతు ధర కల్పించకపోవడంతో పాటు దళారీ వ్యవస్థ మూలంగా కార్పొరేట్ల కంపెనీలకు లాభాలు చేకూస్తున్నారని విమర్శించారు. యాంత్రీకరణ మూలంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి తగ్గిపోయిందని, ప్రభుత్వం ఉపాధి హామీ రంగానికి నిధులను పెంచి పట్టణాల్లో కూడా ఉపాధి పనులను కల్పించాలని, కార్మికులకు 200 రోజులకు పనులను ఇవ్వాలని కనీస వేతనాలు కార్మిక వర్గానికి 26 వేల రూపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో కార్మిక, కర్షక మైత్రి మరింత బలపడి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. గోవర్ధన్, మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కొండ గంగాధర్ మహిళా సంఘం నాయకులు గీతాంజలి, కవిత తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

అభివృద్ధిలో బీజేపీ పాత్ర సున్న

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- కేంద్రమే ఇస్తుందని పచ్చి అబద్ధాలు ప్రచారం
- రోడ్డు నిధుల మంజూరీకి చేసి కృషి

ఆధారాలను ప్రజల ముందుంచిన మంత్రి

నవతెలంగాణ-వేల్పూర్(కమ్మర్‌పల్లి)

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో బిజెపి పాత్ర సున్నా అని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం జాతీయ రహదారి 44 నుండి జాతీయ రహదారి 63 వరకు వయా జానకం పెట్, సాహెబ్ పెట్, వేల్పూర్, వెంకట పూర్, కోమన్ పల్లి, కుకునూర్ గ్రామాల మీదుగా రూ.36 కోట్ల వ్యయంతో చేపట్టే బిటి రోడ్డు వెడల్పు, పునరుద్ధరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. రోడ్డు పనుల కోసం తాను చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి ప్రజల ముందు ఉంచారు. తనకు ఇట్లాంటివి ఇష్టం ఉండదు కానీ బీజేపీ నాయకులు మేమే చేయించామని అబద్ధాలు చెప్తున్నారని, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతో ఇక్కడ ఆధారాలతో బ్యానర్ రూపంలో అందరికీ అర్థం అయ్యేలా ఏర్పాటు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ నుండి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సెస్ వసూలు చేస్తుందని అందులోంచే సిఆర్ఐఎఫ్ వర్క్స్ కింద నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. కేంద్రం ప్రత్యేకంగా ఇచ్చేది ఏమి లేదని, బీజేపీ ఎంపి అర్వింద్ తెచ్చిందేమి లేదని అన్నారు. సెస్ కింద వసూలు చేసిన డబ్బులు రోడ్ల అభివృద్ధి కోసం ఇస్తారని తెలిపారు. కానీ ఇక్కడి బీజేపీ నేతలు తామే తెచ్చామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సిఆర్ఐఎఫ్ కింద ప్రపోజల్‌లో అరవింద్ నిజామాబాద్ జిల్లాలో ఒక్క గ్రామానికి కూడా రోడ్డు అడగలేదన్నారు. తాను, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కలిసి రూరల్, బాల్కొండ నియోజకవర్గాలకు 14.1 కి. మీ పొడవు రూ. 21కోట్ల ప్రపోజల్ పెట్టామని, తాను స్వయంగా బాల్కొండ నియోజకవర్గం కోసం 9కి. మీ కోసం రూ.15 కోట్ల ప్రపోజల్ పెట్టానని ఆధారాలతో సహా ప్రజలకు వివరించారు. నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సునీల్ శర్మ 2021లో రాసిన లేఖను ప్రదర్శించి చెప్పారు. అరవింద్ కోరుట్ల నియోజకర్గంలో, నిజామాబాద్‌లో ఒక్కటి కూడా ప్రతిపాదన పెట్టలేదని అన్నారు. అభివృద్ధిలో బీజేపీ పాత్ర ఏమి లేదన్నారు. కేంద్రమే అన్ని ఇస్తుందని పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని తెలిపారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు..ఎవరు అబద్ధాలు చెప్తున్నారో ప్రజలు ఆలోచన చేయాలి ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


పనులకుశంకుస్థాపన చేసిన మంత్రి

ఇసుక లారీలు పట్టివేత



నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని గుండెనెమలి గ్రామ శివారులోని మంజీరా పరివాహక ప్రాంతంలోని ఇసుక క్వారీ నుంచి వే బిల్లులు లేకుండా అధిక లోడుతో తరలిస్తున్న రెండు ఇసుక లారీలను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. పట్టుకున్న లారీలను బిచ్కుంద పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు నిమిత్తం బిచ్కుంద తహసీల్దార్‌కు అప్పజెప్పినట్టు ఎస్ఐ తెలిపారు.

గుండె నెమలిలో దేశీదారు పట్టివేత

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని గుండె నెమలి గ్రామానికి చెందిన గూల సాయిలు తన ఇంటి ఆవరణలోని హోటల్లో మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన దేశీదారు అమ్ముతుండగా పక్క నిఘా వేసి పట్టుకున్నట్టు ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ తెలిపారు. గుల సాయిలు గత కొన్ని రోజులుగా అక్రమంగా మహారాష్ట్ర నుంచి దేశీదారు తీసుకువచ్చి అమ్ముతున్నాడనే పక్కా సమాచారం మేరకు నిఘా వేసి గూలసాయిలు ఇంటిలో, దుకాణంలో సోదాలు చేయగా 48 దేశీదారు మద్యం బాటిళ్ల దొరికాయని సాయిలును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు. గ్రామాలలో ఎవరైనా దేశీదారు విక్రయించినా, రవాణా చేసినా శిక్షార్హులవుతారని ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. ఎస్ఐ అభిషేక్, కానిస్టేబుల్ నవీన్‌రెడ్డి, శ్రీధర్ ఉన్నారు.

పేదల కోసం 'డబుల్' ఇండ్లు

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

పేదల కోసం 'డబుల్ బెడ్‌రూం' ఇండ్లు నిర్మించి ఇస్తామని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలో గల కోటయ్య క్యాంప్‌లో మూడెకరాల స్థలంలో 220 ఇండ్లు నిర్మించేందుకు గానూ స్థలాన్ని పరిశీలించారు. దీంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హరిదాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్, మండలాధ్యక్షులు గిరి, బోధన్ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ విట్టల్, హౌసింగ్ ఏఈ నగేష్, కోఆప్షన్‌మెంబర్ కరీం, సర్పంచ్‌లు శ్రీనగర్ రాజు, వెంకన్న, నాగరాజు, వార్డు మెంబర్లు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట

కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో చేసిన ఆమరణ నిరాహారదీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు. ఉద్యమ సమయంలో ఓ గ్రామానికి వెళ్ళినప్పుడు ఒక మహిళ మాట్లాడుతూ.. తులం బంగారం అయిన డబ్బిస్తే దొరుకుతుంది కానీ నీళ్ళు మాత్రం సమయానికి దొరకడం లేదని అందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు, తాగు నీటికి, 24 గంటలు కరెంట్‌కు ఢోకా లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు ఇచ్చి వారి ఆర్థిక పురోభివద్ధికి సహకరిస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని బీజేపీ ప్రభుత్వాన్ని అడుగుతున్నానని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన మా వాటా ఉందని ప్రగల్భాలు పలుకుతున్న బీజేపీ ప్రభుత్వం వారు పరిపాలించే రాష్ట్రాల్లో ఈ పథకాలు ఎందుకు అమలుచేయడం లేదని అన్నారు. ఏర్గట్లలో 1080 మందికి ప్రతిఏటా పెన్షన్ల రూపంలో 2 కోట్ల 70 లక్షల రూపాయలు ఇస్తున్నామని,1135 మంది రైతులకు 2 కోట్ల 39 లక్షల రూపాయల రైతు బంధు ఇస్తున్నామని తెలిపారు. మండల కేంద్రానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వచ్చి పిచ్చికూతలు కూశాడని, ఓటుకు నోటు దొంగ కూడా తనపై, ఉద్యమ నాయకుడైన కేసీఆర్, ఆయన కుటుంబం మీద మాట్లాడేంత మొనగాడయ్యాడా అని అన్నారు. ప్రశాంత్ రెడ్డిని తిడితే ఓట్లు వస్తాయనుకుంటున్నవా అన్నారు. అవినీతి సొమ్ము కాక పోతే రేవంత్ ఇన్ని కోట్లు ఎలా సంపాదించావని అడిగారు. బండి సంజయ్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ఉద్దేశంతో లీకుల మీద పేపర్ లీకులు చేసి విద్యార్థుల భవిష్యత్ నాశనం చేయాలనుకుంటున్నాడని, దాని పర్యావసానం అరెస్ట్ అయ్యాడని అన్నారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెంచి కేంద్రం ప్రభుత్వం ప్రజల గోస పోసుకుంటుందన్నారు. పార్టీ సభ్యులంతా కుటుంబ సభ్యులలా కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావ్,కోటపాటి నరసింహ నాయుడు,డాక్టర్ మధు శేఖర్, ఇంచార్జ్ బండ ప్రకాష్ ముదిరాజ్,ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి,జడ్పీటీసి గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం,వైస్ ఎంపీపీ సల లావణ్య,ఎంపీటీసీ జక్కని మధుసూదన్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్,బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గుల్లే లావణ్య గంగాధర్, కుండ నవీన్, కట్కం పద్మాసాగర్, పత్తిరెడ్డి ప్రకాష్, గద్దె రాధ గంగారాం, మంజుల బాలాజీ గౌడ్, ఏర్గట్ల, తాళ్ళరాంపూర్ పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య,పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు సున్నపు అంజయ్య, రైతు బంధు జిల్లా మెంబర్ నెరేళ్ళ లింగారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి వివిధ గ్రామాలలో కార్యకర్తల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు పంపిణీ చేశారు. అల్మజిపూర్ గ్రామానికి చెందిన నిరుడి బాలరాజు కుటుంబానికి, లింగంపేట్ మండలం బానాపూర్ గ్రామానికి చెందిన నాజిరొద్దిన్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. జనార్ధన్‌రెడ్డి, ధనుంజయ్ పాల్గొన్నారు.

కామ్రేడ్ అజయ్ 7వ వర్ధంతి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మాజీ డివిజన్ అధ్యక్షుడు కామ్రేడ్ అజయ్ 7వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గహంలో అజయ్ చిత్రా పటానికి పులమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ మాట్లాడుతూ.. భీంగల్ పట్టణంలోనే విద్యార్థి ఉద్యమాలను ఉధతం చేస్తూ నాడు తెలంగాణ ఉద్యమంలో కీలక త్రను పోషించాడన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కారంకోసం పోరాడుతూ విద్యారంగ సమస్యలపై, ప్రభుత్వాలు విద్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రధాన కార్యదర్శి డి నిఖిల్ నాయకులు వంశీ సాయి, సిద్ధార్థ ,ప్రణయ్ సుశ్రిత్, బీరుగొండ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య
- ఘనంగా జయంతి వేడుకలు
- ఆయన విగ్రహానికి, చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు



పిట్లం:అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



గాంధారి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వాటిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని బోధన్ కోర్టు అడిషనల్ పీపీ డాక్టర్ పి.సమ్మయ్య అన్నారు. గురువారం సాలూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడు చదువుకోవడానికి వారి జీవితాలలో ఎన్నో అష్టకష్టాలు పడ్డారని, అయినా వారు వాటిని లెక్కచేయక సమాజం గర్వించదగ్గ నేతలుగా ఎదిగారని అన్నారు. నేటి కాలంలో ప్రతి కుటుంబంలో యువకులు విద్యావంతులు అయితేనే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం తహసీల్దార్ మమత మాట్లాడుతూ.. మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, అలాగే వారు సూచించిన మంచి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆమె కోరారు. అనంతరం కార్యక్రమంలో నిర్వాహకులు అధికారులను, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు మాదిగ మేధావుల ఫోరం జిల్లా సహాయ కార్యదర్శి లింబూరి లక్ష్మణ్ దండోరా జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే హున్స, ఖాజాపూర్, సాలూర క్యాంపుతో పాటు సమీప గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుద్దే సావిత్రి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఇల్తెపు శంకర్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, సూర్యకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ షకీల్, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, వార్డు సభ్యులు సరిడే సాయిలు, బీఎస్పీ నేత సింగడి పాండు, గ్రామపెద్దలు సురేష్ పటేల్, వెంకట పటేల్, సాలెన్ సంజీవ్, రాహుల్ లక్ష్మణ్, రాజేందర్, స్థానిక దండోరా నాయకులు లక్ష్మయ్య, చంటి, సుభాష్, నాగరావు, పోశెట్టి, చాందు, లాలయ్య మారయ్య తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో..

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ చౌరస్తాలో టీఎమ్మార్పీఎస్ నాయకులు బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ ప్రేమ్‌కుమార్, టీఎమ్మార్పీఎస్ నాయకులు విద్యాసాగర్, పెద్దింటి సురేష్, అద్దంకి లింగయ్య పాల్గొన్నారు.



బోధన్ : మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్

పలు పార్టీల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు..

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పట్టణంలోని టీడీపీ పార్టీ, అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణ్ అన్న యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు సీహెచ్.హన్మంతు రావు, కే. గోపాల్ రెడ్డి, పావులూరి వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. బోధన్ పట్టణ కేంద్రంలోని కరుణన్న యువసేన కార్యాలయంలో బోధన్ మండల కోఆర్డినేటర్ బేగరి సాయిరెడ్డి, బోధన్ మండల కరుణన్న యువసేన కన్వీనర్ వాగ్మరే ప్రకాష్ పాల్గొన్నారు.

గాంధారి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలో జగ్జీవన్‌రావ్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండలాధ్యక్షుడు తూర్పురాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబు జగ్గీవన్‌రావ్ అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాట చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సంగాని బాబా, నీల రవి, పత్తి కుమార్, రవి, బాబా, శ్రావణ్, నెల్లి, నాగరాజు, భామన్ రవి, మంగలి మహేష్, భూమయ్య, సాయసుమన్, ప్రసాద్, మంగలి భూమేష్, నాగరాజ్ బాబా, రాజేందర్, భూమయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డిలో బాబు జాగ్జీవన్ రామ్ జయంతిని ప్రిన్సిపాల్ డా.వి.రాధిక, వైస్ ప్రిన్సిపాల్ పి.మాణిక్యరేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు యస్.హిమ బిందు, కె.శ్రీలత, ఎం.వనమాల పాల్గొని బాబు జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థినులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలతో అలరించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సదాశివనగర్ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, ఎస్సీ విభాగం నగర్ మండలాధ్యక్షులు కవిన్, ఎస్సీ సెల్ నగర్ మండల జనరల్ సెక్రెటరీ జగ్గ బాలరాజ్, నగర్ విలేజ్ అధ్యక్షుడు చిందం రాజయ్య, సీనియర్ నాయకులు బింగి సత్యం, సింగరాయపల్లి రవి, కొర్రి బాలరాజు, ఎల్లగారి సాయిలు, తిరుమనపల్లి రాజిరెడ్డి, చిందం పెద్దరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ బుడ్డ విజయలక్ష్మి పోశెట్టి పిలుపునిచ్చారు. మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో ఆయన విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బట్టుహన్మండ్లు, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు అరుగుల వనజ నాగరాజు, వార్డు సభ్యులు ఎర్ర సాయమ్మ, మన్నె శోభ, కాంగ్రెస్ పార్టీ కేకేసీ బోధన్ నియోజకవర్గం కోఆర్డినేటర్ బుడ్డ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విటల్, గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బన్సీ పటేల్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు కంచన్, హనుమాన్లు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రాం జయంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో జుక్కల్ ప్రచార కమిటీ ఇంచార్జ్ గున్న సాయిలు, జిల్లా గౌరవ అధ్యక్షుడు గైనిపో చయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి గైని సురేష్, మండల గౌరవ అధ్య క్షులు పామ య్య, అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి జ్యోతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు..

రెంజల్ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ బోధన్ నియోజకవర్గ నాయకులు లక్ష్మీ గారి భూమయ్య మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పదవులు చేపట్టి అనేక అభివృద్ధి పనులను చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ దగ్గుల శ్రీకాంత్, నరేష్, భానుచందర్, సాయిలు, సాయిబాబా, సురేష్, గంగాధర్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : కోటగిరి ఉమ్మడి మండలంలో మాజీ ఉప ప్రధాని, సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.

రామారెడ్డి : మండలంలోని ఉప్పల్వాయి, రామారెడ్డితో పాటు పలు గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్రావు, సర్పంచులు దండబోయిన సంజీవ్, కొత్తొల్ల గంగారాం, మండల రైతు కమిటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, నాయకులు రాజేందర్‌గౌడ్, కొత్తొల్ల యాదగిరి, బొంపల్లి దత్తాద్రి, పడిగల శ్రీనివాస్, శ్యామ్, జంగం లింగం, చింతకుంట కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, బీఎస్పీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మండలంలోని సోమర్యాఘడ్ తండాలో మాజీ ఉప ప్రధాని జగ్‌జీవన్‌రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీ ప్రకాష్ మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాని చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ రవి, పంచాయతీ కార్యదర్శి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్‌జీవన్ రావ్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిపేట్‌లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, హఫీజ్, కిసాన్ సెల్ నాయకులు కాశిరామ్, నాయకులు రవి, భిక్షపతి, సాయిలు, బాబీ తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్ మండల కేంద్రంలో..



రామారెడ్డిలో..

పండుగలు శాంతియుతంగా చేసుకోవాలి

- పోలీసుల సూచన
- పలు మండలాల్లో శాంతికమిటీ సమావేశాలు



బోధన్ : మాట్లాడుతున్న ఏసీపీ

నవతెలంగాణ-బోధన్/పిట్లం/గాంధారి

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణ పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పలువురికి సూచనలు అందించారు. సమావేశంలో సీఐ ప్రేమ్ కుమార్, ఎస్ఐ పీటర్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి..

పిట్లం : పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని బాన్సువాడ రూరల్ సీఐ మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో పీస్ కమిటీ (మైత్రి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో జరగబోయే సంఘటల్ని నిర్మూలించుకోవటానికి ఏర్పాటు చేసుకునేదే పీస్ కమిటీ ఉద్దేశమని అన్నారు. పీస్ కమిటీల (మైత్రి) సమావేశాలు పోలీస్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి అమల్లోకి వచ్చాయని అన్నారు. స్వచ్ఛమైన వాతావరణంలోని గ్రామాలు, మండల కేంద్రాలలో అన్ని కులాల మతాలకు చెందిన వ్యక్తులు ఎలాంటి క్రిమినల్ కేసులు లేకుండా, పేరు ప్రఖ్యాతలు కలిగిన పెద్దల సమక్షంలో పీస్ కమిటీలు ఏర్పాటు చేసుకొని శ్రీరామనవమి , హనుమాన్ జయంతి, రంజాన్, వినాయక చవితి, దీపావళి, బక్రీద్ పవిత్ర పండగలను హిందూ, ముస్లింలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే వారని అన్నారు. ఎంతటి గొప్పవారైనా చట్టమును చేతిలోకి తీసుకోరాదని అన్నారు . ఒకవేళ ఎవరైనా చట్టం ను చేతిలోకి తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు. అందుకుగాను ఇతరులకు ఇబ్బందులు కలగకుండా పండుగలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై విజయ్ కొండ, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, పండరి, కోఆప్షన్ రహిమాన్, మాజీ కోఆప్షన్‌మెంబర్ బాసిద్, మైనారిటీ పెద్దలు, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



పిట్లం : మాట్లాడుతున్న సీఐ

గాంధారి : పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గాంధారి ఎస్ఐ డి.సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ గాంధారి మండలంలో రాబోవు హనుమాన్ జయంతి, రంజాన్ పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ మత సామరస్యతను పాటించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పాలని ఆయన కోరారు. పండగల సందర్భంలో నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా అత్యవసరం ఏర్పడితే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని అన్నారు. మండలంలో పండగలు అన్ని హుందాగా నిర్వహించుకుంటున్నామని, మండలంలో ఎలాంటి మత కల్లోలాలకు తావివ్వబోమని శాంతి కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఎంపీటీసీ తూర్పు రాజు, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, కోఆప్షన్ మెంబర్ ముస్తఫా, వార్డు సభ్యులు మోతిరామ్ నాయక్, పోలీస్ సిబ్బంది రవికుమార్, కిషన్, బాలాజీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది నిరంకుశ పాలన

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార



మద్నూర్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్ : సీఎం కేసీఆర్‌ది నిరంకుశ పాలన అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార విమర్శించారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా మద్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. అందులో భాగంగా కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

కోటగిరి : కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో నిరసన చేపట్టారు. బీజేపీ బాన్సువాడ ఇంచార్జ్ మాలాద్రిరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణరెడ్డి ఆధ్వర్యంలో నిజాంసాగర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.

దోమకొండ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

8 ఏండ్లలో ఎనలేని అభివృద్ధి

నవతెలంగాణ-భీంగల్

75 సంవత్సరాల నుండి అభివృద్ధి అంటే ఎరుగని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గడిచిన 8 సంవత్సరాలలో చేసి చూయించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని బెజ్జోర రోడ్డులో నూతనంగా నిర్మాణం చేపట్టిన జక్లాత్ ఒర్రెపై బ్రిడ్జి పనులను పరిశీలించారు. పరిశీలించిన వారిలో జెడ్పీటీసి చౌట్‌పల్లి రవి, ఎంపిపి ఆర్మూర్ మహేష్, పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, పురాణీపేట్ ఎంపిటీసి సాయిప్రసన్నకుమార్, తదితరలు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో ఎస్సి కాలనీలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.15 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సీసీ రోడ్డు పనులను మండల ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సామ పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు దర్శనం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. పల్లెల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నట్లు సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పద్మ, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

పేపర్ లీకేజీలో బండి సంజయ్ ప్రధాన కుట్ర దారు

- ఢిల్లీ బీజేపీ పెద్దల డైరెక్షన్‌లోనే తెలంగాణ బీజేపీ నేతల కుట్రలు
- రాజకీయంగా కొట్లాడటం చేతగాక దిగజారుడు రాజకీయాలు
- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్/కమ్మర్‌పల్లి

పదోతరగతి పేపర్ లీకేజీలో బండి సంజయ్ ప్రధాన కుట్ర దారుఅని, ఢిల్లీ బీజేపీ పెద్దల డైరెక్షన్‌లోనే తెలంగాణ బీజేపీ నేతల కుట్రలు చేస్తున్నారని, రాజకీయంగా కొట్లాడటం చేతగాక దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో బాజిరెడ్డి మాట్లాడుతూ...ప్రశ్నాపత్రాల లీకేజీలో అడ్డంగా దొరికిపోయిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను తక్షణమే అధ్యక్ష పదవి నుండి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తప్పు చేసి అడ్డంగా దొరికినా కూడా బీజేపీ నాయకులు బండిని సమర్థించడం సిగ్గు చేటని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ అరాచకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సృష్టిస్తుందని ఆరోపించారు. పథకం ప్రకారమే ప్రశ్నాపత్రాలను లీక్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే ఉద్దేశ్యంతో బీజేపీ క్షుద్ర రాజకీయ క్రీడకు తెరలేపిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, తెలంగాణ ప్రజలు బీజేపీ ట్రాప్‌లో పడొద్దని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు హిందూ ముస్లిం, మధ్య చిచ్చులు పెట్టడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. బీజేపీ నాయకులకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, ధర్పల్లి జెడ్పిటిసి ఒలంపిక్ ఉపాధ్యక్షులు, జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్, ఉమ్మడి జిల్లా ఐడిసిఎంఎస్ ఛైర్మన్ సాంబరి మోహన్, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం యువజన నాయకులు, శీనివాస్ గౌడ్, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : పదవ తరగతి పేపర్ లీక్ సూత్రదారి బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయేనని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పదోతరగతి పేపర్ లీక్ ఘటనపై బుధవారం వేల్పూర్ లోని ఆయన స్వగృహంలో మంత్రి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశంగా ఉందన్నారు. లక్షల మంది పిల్లల భవిష్యత్తుపై కనీస బాధ్యత లేకుండా బండి సంజయ్ ప్రవర్తించాడని విమర్శించారు. ప్రశాంత్ అనే వ్యక్తి బండి సంజయ్‌కి ఫొటో తీసిన పేపర్ ఫోన్లో పంపిండని, పరీక్ష మొదలైన 15 నిమిషాల్లోనే బండి సంజయ్‌కు ప్రశాంత్ ద్వారా పేపర్ వచ్చిందని తెలిపారు. ప్రశాంత్ బండి సంజయ్, బీజేపీ వాళ్ళతో 140 సార్లు ఫోన్లో మాట్లాడాడని అన్నారు. వాళ్లే ఉద్దేశ పూర్వకంగా పేపర్ లీక్ చేస్తారు...వాళ్లే మీడియాకి పంపిస్తారని, పేపర్ లీక్ అయ్యింది..ఆ పేపర్ నాకు వచ్చింది.. ప్రభుత్వం విఫలమయ్యింది అని ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. బండి సంజయ్ పాత్ర ఉన్నదనే దానిపై పోలీసుల వద్ద ఆధారాలు ఉన్నాయని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని తెలిపారు. బండి అరెస్ట్‌పై బీజేపీ నాయకులు కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తే ఖబర్దార్...భౌతిక దాడులు తప్పవని అన్నారు. పేపర్ లీక్ చేసి పిల్లల భవిష్యత్ ను నాశనం చేయాలని చూసిన బీజేపీ బండి సంజయ్ వైఖరి పట్ల బీజేపీ కార్యకర్తలు ఆలోచన చేయాలని కోరారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

- ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-కోటగిరి

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతిచెందగా.. గాయాలైన మరొకరిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని దేవునిగుట్ట తండాలో మంగళవారం గ్రామ పండుగ జరుపుకోవడంతో గ్రామానికి చెందిన అలావత్ తుకారం ఇంటికి వారి బంధువు నారాయణఖేడ్ నుంచి రామదాసు అనే వ్యక్తి రావడంతో అదే గ్రామానికి చెందిన అతను స్నేహితుడు గుగులోతు లాల్ సింగ్ (18), రామదాస్ ఇద్దరు కలిసి రాత్రి కోటగిరి మండలానికి పనులు నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి వచ్చే సమయంలో కోటగిరి శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో లాల్ సింగ్ అక్కడికక్కడే మరణించాడు. గాయాలైన రామదాసును నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, పంచనామా నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించారు.

హనుమాన్ ఆలయాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-బోధన్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ బోధన్ నియోజకవర్గంలోని హనుమాన్ ఆలయాలకు బియ్యం పంపిణీ చేయాలని నాయకులకు గురువారం ఆదేశించారు. దాంతో బోధన్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు హనుమాన్ ఆలయాలకు బియ్యం పంపిణీ చేపట్టారు. ఎంపీపీ బుద్దె సావిత్రి సాలూర మండలంలో 12 గ్రామాలలో ఉన్న హనుమాన్ ఆలయాలకు అన్నదానం కొరకు 17క్వింటాళ్ల బియ్యంను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, బీఆర్ఎస్ సాలూర మండలాధ్యక్షులు గోగినేని నరేంద్రబాబు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సాలూర షకీల్, సర్పంచులు కోర్వ గంగాధర్, నర్సారెడ్డి, బి.సురేష్, చీల గంగారం, ఎంపీటీసీ గంగన్ ప్రభాకర్, జాడి సహకార సంఘం అధ్యక్షులు అంతయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ పటేల్, హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు ఎల్మదత్తు, నాగరాజు, సర్దే సాయిలు, బచ్చు రాజు, అవుటి లక్ష్మన్న, గురుబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు నిలిపివేత



పనులు నిలిపివేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని బ్రాహ్మణ కాలనీలోని చౌడేశ్వరి ఆలయం ముందు నుంచి కోట క్రింద మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డును 12 ఫీట్లు వేయమనగా స్థానిక సర్పంచ్ 10 ఫీట్లు రోడ్డు వేస్తానని అనడంతో కాలనీవాసులు అందరూ కలిసి మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు బుధవారం నిలిపివేశారు. బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి చెప్పినప్పటికీ సర్పంచ్ వ్యవహార శైలిపై మండిపడ్డారు. 12 ఫీట్లు రోడ్డు వెయ్యాలని డిమాండ్ చేశారు.

మద్నూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని కల్లు డిపోలో గౌడ కులస్తులు బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ పెద్దలు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి గౌడ్ అందించిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో గోవింద్‌గౌడ్, తుకారాంగౌడ్, విట్టౌగౌడ్, అశోక్‌గౌడ్, గోపిగౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మాజీ ఎమ్మెల్యే వేడుకల్లో నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్‌లో కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవేందర్, మర్రి బాలకిషన్, ఎస్ఎన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, రాజేష్, విద్యాసాగర్, ప్యాలల రాములు, మంగలి సతీష్, మల్లేష్, పప్పు వెంకటేశమ్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం



బోరు మోటర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ వద్ద జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను జెడ్పీటీసీ తిరుమల్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద గతంలో నీటి సమస్య గురించి కాలనీ పెద్దలు తెలుపగా, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు జెడ్పీ నిధులతో బోరు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, కానుగంటి నాగరాజు, ఎస్సీ మాల సంఘం అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

హలో బహుజన.. ఛలో నిజామాబాద్

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని కౌల్ పూర్ గ్రామంలో బహుజన విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో చలో నిజామాబాద్ పోస్టర్ల బుధవారం బహుజన నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాట ప్రతాప్ మాట్లాడుతూ... బహుజన మహనీయుల జయంతి ఉత్సావాలను వారి పోరాటాలను, త్యాగాలను గుర్తుచేసుకొని వారి ఆశయ సాధనలో భాగంగా బహుజనులను సామాజికంగా, రాజకీయంగా చైతన్యం వైపు నడిపించాలని ఈ నెల 16 న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న బహుజనులు హాజరై జయంతి ఉత్సవాలను విజవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బహుజన విద్యావంతుల వేదిక జనరల్ సెక్రెటరీ సురేష్, వైస్ ప్రసిడెంట్ సాయన్న, సెక్రటరీ గంగాధర్ యువకులు చింతకుంటా శుభాకర్ ,లక్ష్మన్ ,వంశీ, శ్రీకాంత్, కళ్యాణ్, సాయన్న. భూమన్న, నాని తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్

నవతెలంగాణ-లింగంపేట్

రానున్న ఎన్నికల్లో ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని అయ్యపల్లి, శెట్పల్లి, పర్మల్ల, శెట్పల్లి సంగారెడ్డి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రతీ గడపగడపకూ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ



జోడోయాత్రలో మదన్‌మోహన్

అధికారంలో రాగానే ప్రజలకు అమలుపరిచే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎల్లారెడ్డిలో మార్పు తీసుకురావడానికి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. భయంపల్లి గ్రామంలో నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి చందా ఇవ్వాలని గ్రామస్తులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించి రూ.10వేల నగదును ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నల్లమడుగు షరీఫ్, లింగంపేట్ సింగిల్‌విండో మాజీ వైస్ ఛైర్మన్ నారా గౌడ్, డాక్టర్ రాజు, వార్డు సభ్యులు మంద ప్రసాద్, ఉపసర్పంచ్ హరి సత్యం, రఫిక్, హర్షద్ పాషా, సాజీద్, సుప్పాల రాజు, మహేష్‌గౌడ్, కమల్‌సింగ్, మేడం రవి, గంగారం, సురేష్, సాయిరాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో మరిన్ని అభివృద్ధి పనులు

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో ఎంతో ప్రత్యేకత సంతరించుకున్న సిద్దుల గుట్ట అభివృద్ధితో పాటు జంబి హనుమాన్ ఆలయ అభివృద్ధికి సైతం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు... బుధ వారం పట్టణంలోని జంబి హనుమాన్ అయ్యప్ప ఆలయంలో జన్మదిన సందర్భంగా అభిషేకం , అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు..అఖిల భారతీయ అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాగేష్ శర్మ గురుస్వామి గార్ల కరకములచే అయ్యప్ప స్వామి కి పంచామృతాలతో అభిషేకం,అర్చనలు,పడి పూజ, అన్నదానం నిర్వహించడం జరిగింది...ఇట్టి కార్యక్రమానికి దాతగా గాజరెడ్డి నర్సరెడ్డి గురుస్వామి వ్యవహరించారు. కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, నోముల నవీన్, ఆలయ కమిటీ ఛైర్మన్ గొర్త దేవేందర్ , బి ఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్ కాందీస్ శ్రీనివాస్, గురు స్వాములు గటాడి గంగా మోహన్ గజ్జల అశోక్ , మామిడిపల్లి తిరుపతి,,శ్రీహరి,విజయ్ కౌటిక, నర్సారెడ్డి, మీసాల రాజేశ్వర్, రెడ్డి ప్రకాష్,చేపూర్ ధనంజయ్, గంగా మోహన్, ధోనపల్ రాజేశ్వర్ ప్రచార సమితి డివిజన్ అధ్యక్షులు, జోష్ స్వామి ప్రచార సమితి మండల అధ్యక్షులు , గంగాధర్ గౌడ్ , తదితరులు. పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసా కొత్తూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా వాల్గొట్ రమేష్ గంగపుత్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం గ్రామంలోని సంఘ భవనంలో నిర్వహించిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాల్గొట్ రమేష్ గంగపుత్ర, ఉపాధ్యక్షులుగా ఎల్లా శ్రీధర్ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శిగా జుంబారాత్ సత్యనారాయణ గంగపుత్ర, కోశాధికారిగా జుంబ రాత్ శంకర్ గంగపుత్ర, డైరెక్టర్లుగా వాల్గొట్ రవితేజ గంగపుత్ర, తోఫారం బాలకిషన్ గంగపుత్ర, కల్లెడ విజయ్ గంగపుత్ర, కల్లెడ రంజిత్ కుమార్ గంగపుత్ర, మాడవేడి జనార్ధన్ గంగపుత్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సొసైటీ కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించి, పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వాల్గట్ రమేష్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ సభ్యులందరికీ



ఎన్నికైన సంఘం నాయకులు

పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తమవంతులకు కృషి చేస్తామన్నారు.

బల్మూరి వెంకట్ రిమాండ్ శోచనీయం

నవతెలంగాణ-పిట్లం

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ 14 రోజులు రిమాండ్ చేయడం పట్ల జుక్కల్ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఎస్ పీఎస్‌సీ పరీక్షలతోపాటు, ఎస్ఎస్‌సీ పరీక్ష పత్రం లీకేజీలపై బల్మూరి వెంకట్ ఎత్తి చూపినందుకుగానూ ఆయనను ఇటీవల అరెస్టు చేసి 14రోజులపాటు రిమాండ్ విధించడం శోచనీయమన్నారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తే వారి భవిష్యత్తును బుగ్గిపాలు చేస్తున్నారని, ఇలాంటి మోసాలను ఎండగడితే వారి గొంతులను నొక్కుతున్నారని విమర్శించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు, నీలబోయిన ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో పట్టణ గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 2న జిల్లాస్థాయి అండర్-10 సాఫ్ట్ బాల్ పోటీలలో పట్టణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల స్కూల్ జట్టు ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. క్యాప్టెన్ పి. అక్షిత్. జ్ఞానేశ్వర్, రవి కిరణ్, యశ్వంత్, శ్రీనిత్, సాత్విక్, భాను, మోహన్ కృష్ణ, వేదాంష్, శ్రేయన్, ప్రణీత్ రాజ్, అభిలాష్, కుందన్ ప్రేమ్ బాలుర విభాగంలో స్కూల్ జట్టు ఫస్ట్ ప్లేస్‌లో



విద్యార్థులను అభినందిసుత్ను ఉపాధ్యాయులు

నిలిచిందని ప్రిన్సిపల్ ఏ. దుర్గారెడ్డి తెలిపారు. విజయం సాధించిన స్టూడెంట్స్ ను బుధవారం స్కూల్లో జరిగిన ప్రోగ్రాంలో అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, శ్రీధర్, గంగాధర్, రవి, గజానంద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, అర్జున్, స్కూల్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీని యర్ నాయకులు జగడం పోషన్న మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం బీజేపీ నాయకులపై దాడిచేస్తు అక్ర మంగా అరెస్టు చేస్తుందన్నారు. బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని అన్నారు. జిల్లా కార్య వర్గ సభ్యులు కొప్పు రాజేందర్ మాట్లాడుతూ. ఏ కేసులో అరెస్టు చేసారో కూడా చెప్పకుండా అరెస్టు చేయడం కవిత లిక్కర్ స్కాంతో ప్రజల దష్టిని మళ్లించటానికి బండి సంజయ్ ని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. బండి సంజయ్‌ను విడుదల చేయకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రశాంత్ అనే వ్యక్తి బీఆర్ఎస్ నాయకులతో దిగిన ఫొటోలు కూడా ఉన్నాయని, దీనికి అధికార పార్టీ బాధ్యత వహించి కేసిఆర్, కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పు రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు మాజీ సాంస్కతిక కన్వీనర్ జగడం పోషన్న, అజ్మీర రామ్ నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు బొజ్జ సంజీవ్ గౌడ్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

సుంకినిలో పశువైద్య శిబిరం



పశువైద్య శిబిరంలో చికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలోని సుంకిని గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. శిబిరంలో 15 పశువులకు గర్భనిర్ధారణ, 24 పశువులకు గర్భకోశ చికిత్సలు, 4పశువులకు కృత్రిమ గర్భాధారణ, 35 పశువులకు సాధారణ చికిత్సలు, 28 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిగంబర్ షిండే, పశువైద్యులు డా.సురేష్‌కుమార్, జూనియర్ డాక్టర్లు సాయితేజ, తలేబ్, వంశీ, ఎమీమా, సిబ్బంది సుధీర్‌గౌడ్, గోపాల మిత్రులు రియాజ్, సాయిలు, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిలిపివేసిన బస్సులను పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-పిట్లం

కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలో నిలిపివేసిన బస్సులను పునరుద్ధరించాలని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో విలేకరుల ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి డిపో బస్సులు అధిక సంఖ్యలో మండల కేంద్రానికి వచ్చేవని గత రెండు రోజుల నుంచి బస్సులను నిలిపివేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. దీంతో గ్రామీణ పేద ప్రజలు, విద్యార్థులకు పరీక్షల సమయం ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. వెంటనే నిలిపి వేసిన బస్సులను పునరుద్ధరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, పండరి, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్‌వాయిలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో పురాతనమైన శ్రీరామచంద్రస్వామి అలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి, గ్రామ అభివద్ధి కమిటీ ఛైర్మన్ మారంపల్లి సుధాకర్, సర్పంచ్ పాశం సత్తవ్వ నర్సింలు, ఉప సర్పంచ్ రాజేందర్,ఎన్ డిసిసిబి డైరెక్టర్ కొరట్ పల్లి ఆనంద్, సహకార సొసైటీ ఛైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, గ్రామ అభివద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం



జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళి

- సమానత్వం కోసం పాటుపడ్డ వ్యక్తి
- భావితరాల్లో స్ఫూర్తినింపేందుకే మహనీయుల జయంతి ఉత్సవాలు
- ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు
- నివాళి అర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అధ్యక్షతన కంఠేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్ఠల్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎమ్మెల్సీ రాజేశ్వర్, నగర మేయర్ నీతూకిరణ్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ ఆకుల లలిత, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి శశికళ, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



విద్యార్థిని సునీతకు పురస్కారం అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, మాట్లాడుతూ, దేశానికి ఎన్నో రకాలుగా సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం అన్నారు. ఆయనను ప్రజలు అనునిత్యం స్మరించుకునేలా స్థానికంగా ఏర్పాటు చేస్తున్న నూతన పార్కు కు బాబూ జగ్జీవన్ రాం పేరు పెట్టాలని నిర్ణయించామని ప్రకటించారు. మాల, మాదిగ దళిత సోదరుల కోసం సంఘ భవన నిర్మాణాలకై నియోజకవర్గ ఫండ్ నుండి రూ.50 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. జెడ్పి చైర్మన్ విఠల్ రావు, ఎమ్మెల్సీ రాజేశ్వర్ లు మాట్లాడుతూ కులాలను పక్కనపెట్టి, జగ్జీవన్ రాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కుగ్రామంలో, అట్టడుగు వర్గంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రాం బడుగు బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పాయనించాలనే సంకల్పంతో అహర్నిశలు శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన జాతీయ నాయకుడు అని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రాం సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. దళిత కుటుంబాల పిల్లల కోసం రాష్ట్రంలో వందలాది సంఖ్యలో ఎస్సీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, సుమారు లక్ష మందికి కార్పోరేట్ తరహాలో అన్ని అధు నాతన వసతులతో కూడిన నాణ్యమైన విద్యను తమ ప్రభుత్వం అందిస్తోం దన్నారు. దీని కోసం ఒక్కో విద్యార్థిపై ఏటా సగటున లక్షా 20 వేల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. దళిత విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాల్లో చదువుకునేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద 20 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందజే స్తోందని తెలిపారు. సమాజంలోని ఇతర అన్ని వర్గాల వారితో సమానంగా దళిత కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించి, మరో పది మందికి ఉపాధి కల్పించాలనే సదాశయంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తున్నారని అన్నారు.



జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు జయంతి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెల్లదీస్తున్నామని, మన దేశం అభివృద్ధి దిశగా ముందుకు పయనం సాగిస్తోందని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. దశాబ్దాల కాలం పాటు కేంద్ర మంత్రివర్గంలో బాబూ జగ్జీవన్ రామ్ కొనసాగినప్పటికీ తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించి 1973లో ఐఎఫ్ ఎస్ సాధించేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. సమాజాన్ని ఆకలింపు చేసుకుని మన హక్కులను సాధించుకునేందుకు, బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తించేందుకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు కేవలం ర్యాంకులు, మార్కుల ప్రాతిపదికన కాకుండా, మహనీయుల గురించి తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 15 జంటలకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రుసుము అందజేశారు. అలాగే, రాష్ట్ర స్థాయి వకృత్వ పోటీల్లో ప్రతిభ చాటిన వర్ని బాలికల వసతి గృహం పదవ తరగతి విద్యార్థిని సునీతను ముఖ్య అతిథులు అభినందిస్తూ జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రవి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ, దళిత సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నోరూరించే హలీమ్

- టేస్ట్‌తో పాటు ప్రోటీన్‌లు
- రంజాన్ మాసంలో అందుబాటులోకి
- నగరం చుట్టుపక్కల వెలిసిన సెంటర్‌లు
- బావర్చి హలీమ్‌కు ఐటీ ట్యాగ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రంజాన్ పండగ వస్తుందంటే చాలు హలీమ్‌కు ప్రత్యేకత ఉంటుంది. రంజాన్ మాసం ప్రారంభం అయిందంటే హలీం ప్రియులకు రోజూ పండుగే. ఈ ఏడాది మార్చి 24న రంజాన్ మాసం ప్రారంభమైంది. హలీమ్ రుచులను నెలరోజులపాటు ఆస్వాదించవచ్చు. కంఠేశ్వర్‌లోని బావర్చి హలీమ్ రుచే వేరు. హైదారాబాద్, కోల్‌కతా, రసగుల్లాకు జీఐ ట్యాగ్ లభించినట్టే నిజామాబాద్ కంఠేశ్వర్ హలీమ్‌కు కూడా జీఐ ట్యాగ్ లభించింది. ఈ ట్యాగ్ హలీమ్ రుచి, నాణ్యత పట్ల అమితాసక్తి కనబరుస్తున్నారన్నది వెల్లడిస్తుంది. బావర్చి ఇప్పుడు హలీమ్ ఫెస్టివల్ 'జష్న్ హలీమ్'ను ఏప్రిల్ 21 తేదీ 2023 వరకూ నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్‌లో తమ 24 బావర్చి ఔట్‌లెట్లలో ఏర్పాటుచేసింది. తద్వారా హలీమ్ ప్రేమికులకు దాని రుచి ఆస్వాదించే అవకాశం అందిస్తుంది.

నాణ్యమైన ఇంగ్రీడియెంట్స్ వినియోగిస్తున్నాం

బావర్చి ఫాస్ట్ ఫుడ్ బిర్యాని, హలీం ఓనర్ భాస్కర్ రెడ్డి



"హలీమ్ ఫెస్టివల్ జష్న్ ఈ హలీమ్ ప్రారంభించడం ద్వారా నిజామాబాద్ హలీమ్‌తో ఉన్న బంధాన్నీ ప్రతిధ్వనిస్తుంది. ఈ సంవత్సరం బావర్చి ఆహారంలో వినూత్నమైన మసాలాలను అభిమాన వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా జోడించాం. బావర్చి హలీమ్‌లో 30కు పైగా నాణ్యమైన ఇంగ్రీడియెంట్స్‌ను వినియోగించాం. వీటిని అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేయడంతో పాటుగా ఖచ్చితమైన పోర్షన్స్‌లో జోడించాం. దీనివల్ల బావర్చి హలీమ్ ఎక్కువ మంది అభిమానించే హలీమ్‌గా నిలుస్తుంది. బావర్చి హలీమ్‌ను అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు అందించడం ద్వారా వేడుకల్లో వారిని సైతం భాగం చేస్తున్నాం. నిజామాబాద్‌కు చెందిన వారసత్వ ఫుడ్ బ్రాండ్ తమ పండుగ సంబరాలను బీద వర్గాల ప్రజలకు అందిస్తుంది. బావర్చి ఇప్పుడు ట్యాంపర్ చేయలేనటువంటి ఫుడ్ ప్యాక్‌లను అందిస్తుంది. ఇవి అత్యుత్తమ పరిశుభ్రతను, నాణ్యతను ఆఖరకు హెూమ్ డెలివరీ సమయంలో కూడా అందిస్తామనే భరోసా అందిస్తుంది. అత్యున్నత నాణ్యత కలిగిన హలీమ్‌ను తీసుకువస్తోన్న బావర్చి తమ హలీమ్ అభిమానులకు ఆనందాన్ని అందిస్తూనే, నిజామాబాద్ గౌరవాన్ని జష్న్ ఈ హలీమ్ ద్వారా భారతదేశమంతటా తీసుకువెళ్తున్నారు. వినియోగదారుల అభిప్రాయాలకు అనుగుణంగా మేము ఈసారి ప్రత్యేకంగా మసాలాలను హలీమ్ తయారీలో వినియోగిస్తున్నాం. బావర్చి హలీమ్ వందశాతం స్వచ్ఛమైన హలాల్ మటన్, స్వచ్ఛమైన నెయ్యి కలిగి ఉండటంతో పాటుగా ఆర్టిఫిషీయల్ ఫ్లేవర్స్, ఎలాంటి నిల్వకారకాలు ఉండవు.



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్లో కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని వడగండ్ల వానతో నష్టపోయిన కౌలురైతులతో పాటు పట్టా రైతులకు కూడా నష్ట పరిహారం చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రబి వరి కోత మొదలై 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు సారా సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి, రాజన్న, ఏరియా అధ్యక్షుడు ఆకుల గంగారాం, నాగన్న, ఆకుల తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటన మరువక ముందే పదో తరగతి వార్షిక పరీక్ష పత్రాలు బయటకు వచ్చాయని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులు విషయంలో ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఈ ఘటనల ద్వారా తెలుస్తోందని చెప్పారు. 30 లక్షల మంది యువతతో పాటుగా పదో తరగతి విద్యార్థులకు సీఎం కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పడంతో పాటు రాజీనామా చేయాలని మోత్కూరి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు.